సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
సోమవారం 22 ఏప్రిల్ 2024
పేజీలు : 9

# షాద్‌నగర్‌కు చేరుకున్న ఈవీఎంలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు ఆదివారం షాద్‌నగర్‌కు చేరుకున్నాయి. షాద్‌నగర్ పట్టణంలోని మినీస్టేడియంలో పటిష్ట బందోబస్తు, సీసీ కెమెరాల నిఘా మధ్య అధికారులు ఈవీఎంలు యంత్రాలను స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచారు. 328 బ్యాలెట్ ఈవీఎంలు, 368 వీవీ ప్యాట్స్, 328 కంట్రోల్ యూనిట్‌ను స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వెంకట మాధవరావు తెలిపారు. వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి, స్ట్రాంగ్‌రూంకు సీల్ వేసినట్లు తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండల తహశీల్దార్ పార్థసారధి, పట్టణ సీఐ ప్రతాప్ లింగం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అధికారమే లక్ష్యంగా

# అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చారు

- కానీ ఏ ఒక్క హామీ సంపూర్ణంగా అమలు చేయడం లేదు
- మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21): అధికారమే లక్ష్యంగా అమలుకు సాధ్యం కాని అనేక హామీలు కాంగ్రేస్ పార్టీ ఇచ్చిందని కానీ అధికారంలోకి వచ్చాక ఏ ఒక్క హామీ సంపూర్ణంగా అమలు చేయడం లేదని మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి పలు ప్రాంతాల్లో ఆయన ఆదివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేవలం అధికారం లక్ష్యంగా అమలు సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని, అందుకోసం అడ్డమైన ప్రకటన చేసిందని ఆరోపించారు. బీజేపీ ఎప్పుడు కూడా అమలు సాధ్యం కాని హామీలు ఇవ్వలేదని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మేమందరం కష్టపడి ఉద్యమం చేస్తే పేరు వచ్చింది మాత్రం కేసీఆర్ కు అని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు మల్కాజిగిరి కి ఏం చేస్తారో ఓటర్లు అడగాలని సూచించారు.

మిగతా 3లో

## పట్నం సునీత మహేందర్ రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి బాధ్యత మాదే...

- మల్లన్న సాగర్‌లో హరీష్ రావు చేసిన కుంభకోణాలు బయట పెడుతాం
- నేడు జరిగే సీఎం ప్రచార సభను జయప్రదం చేయాలి
- మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



షామిర్ పేట,మేజర్ న్యూస్(ఏప్రిల్,21):మల్కాజిగిరి ఎంపీగా పట్నం సునీత మహేందర్ రెడ్డి ని ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి పూర్తి బాధ్యత మాదేనని,అందుకు సీఎం రేవంత్ కూడా మాట ఇచ్చారని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు అన్నారు.ఆదివారం మాజి మంత్రి హరీష్ రావు పై మల్కాజిరి మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు ఫైర్ అయ్యారు.ఇంకా అధికారంలోనే ఉన్నామని భ్రమ తో ఇష్టానుసారంగామాజీ మంత్రిహరీష్ రావుమాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత మాజీ మంత్రి హరీష్ రావు చేసిన అక్రమాలపై చిట్టావిప్పుతామన్నారు. మల్లన్న సాగర్ కుంభకోణంలో బినామీల పేరుతో పాస్‌బుక్‌లు సృష్టించి మాజీ మంత్రిరిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. తూముకుంట మున్సిపల్ పరిధిలోని అంతాయిపల్లి గ్రామంలో నేడు జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ స్థలాన్ని స్థానిక మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్,సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్‌లతో కలిసి పరిశీలించారు.

మిగతా 3లో

## సందిగ్ధంలో బడంగ్‌పేట్ పాత భవనం కేటాయింపు..

రెవిన్యూ కార్యాలయమా....? జలమండలి కార్యాలయమా....? ట్రాన్స్‌కో ఆఫీసా.....?



2 లో

# కాంగ్రెస్ ప్రభుత్వంతో గంగా జమున తైహజిబ్



- కాంగ్రెస్ పార్టీలో చేరిన జల్ పల్లి ప్రజానీకం
- ఈద్ మిలాబ్ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్21):తెలంగాణలో గంగ జమున తైహజిబ్ పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి.శనివారం ఈద్ మిలాబ్ సందర్భంగా పహాడీ షరీఫ్ ప్రీమియర్ ఫంక్షన్ హాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో జల్ పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్లు తమ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలో చేర్పించారు.ఈ సమావేశానికి చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి,మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి,టీపీసీసీ కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే యేలిమేటి అమరేందర్ రెడ్డి,బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి,దేప భాస్కర్ రెడ్డి,తీగల అనిత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనిపార్టీలో చేరిన కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ముస్లిం మైనార్టీ సోదరులకు ఈద్ మిలాబ్ శుభాకాంక్షలు తెలిపారు.ఈద్ మిలాబ్ సందర్భంగా వార్డులోని కౌన్సిలర్లు తమ వంతు కృషి చేసి కాంగ్రెస్ పార్టీలో చేర్పించిన కార్యకర్తల అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.తెలంగాణలో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంమే హిందూ,ముస్లింలను కలుపుకొని గంగా జమున తేహాజబ్ లాగా పనిచేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.దేశవ్యాప్తంగా బిజెపి మత రాజకీయాలు చేస్తుందని.....కాంగ్రెస్ మాత్రం సంక్షేమ రాజకీయం చేస్తుందన్నారు.పేదల కడుపు నింపాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే..బిజెపి విభజన రాజకీయాలు చేస్తూ కల్లోలం సృష్టించాలని యత్నిస్తుందని విమర్శించారు.ఈ ఎన్నికల్లో తనను గెలిపిస్తే అర్హులైన ముస్లిం మైనార్టీ సోదరులకు, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు రంజిత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ నిజాముద్దీన్,జల్ పల్లి మున్సిపల్ రిప్రెసెంటేటివ్ వైస్ చైర్మన్ సయ్యద్ యూసుఫ్ పటేల్,ఇక్బాల్ బిన్ ఖలీఫా, శంషుద్దీన్, కొండల్ యాదవ్, దిలీప్ గౌడ్, రియాజుద్దీన్,అబ్దుల్ భారీ, మైనార్టీ సోదరులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సందిగ్ధంలో బడంగ్‌పేట్ పాత భవనం కేటాయింపు..

## రెవిన్యూ కార్యాలయమా....? జలమండలి కార్యాలయమా....? ట్రాన్స్‌కో ఆఫీసా.....?

బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ కార్పొరేషన్ కార్యాలయం పాత భవనం ఎవరికి కేటాయించాలి అనే అంశంపై సందిగ్ధత నెలకొంది. సదరు పాత భవనంలో 2014సం.. నుంచి 2024సం.. జనవరి వరకు బడంగ్పేట్ నగర పంచాయతీ కార్యాలయం అనంతరం బడంగ్పేట్ మున్సిపాలిటీ కార్యాలయం ఆ తర్వాత బడంగ్పేట్ నగరపాలక సంస్థ కార్యాలయం కొనసాగిన సంగతి విధితమే. కాగా కార్పొరేషన్ కార్యాలయం కోసం ఇక్కడ దావూద్ ఖాన్ గూడ లోని సర్వేనెంబర్ రెండులో గల ప్రభుత్వ స్థలంలో నిర్మించిన నూతన భవనం ఈ ఏడాది జనవరి చివరిలో అందుబాటులోకి రావడంతో పాత భవనాన్ని ఖాళీ చేసి అన్ని విభాగాలను కొత్త భవనంలోకి తరలించారు. బడంగ్పేట్ ప్రధాన కోడలికి సమీపంలో మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న ఈ భవనం ఎవరికీ కేటాయిస్తారు అని అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఈ భవనం పై మూడు శాఖలు దృష్టి సారించడంతో ఏ శాఖకు కేటాయించాలి అన్నది ప్రశ్నార్థకంగా మారింది....

**★వాటర్ వర్క్స్ ట్రాన్స్కో ఆఫీసుల కోసం కౌన్సిల్ తీర్మానం**

బడంగ్పేట్ మున్సిపల్ పాత భవనాన్ని వాటర్ వర్క్స్ (జలమండలి) తో పాటు ట్రాన్స్కో (విద్యుత్ శాఖ) కార్యాలయాలకు కేటాయించాలని నిర్ణయించి ఆ మేరకు ఫిబ్రవరి 17న జరిగిన కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. ప్రస్తుతం బడంగ్పేట్ కార్పొరేషన్ కు సంబంధించిన వాటర్ వర్క్స్ కార్యాలయం ప్రస్తుతం బి యన్ రెడ్డి నగర్లోని సాహెబ్ నగర్ రిజర్వాయర్ వద్ద కొనసాగుతోంది. ఇక్కడ పలువురు ఉన్నత అధికారులతో పాటు బడంగ్పేట్ కార్పొరేషన్ కు సంబంధించిన మేనేజర్ సైతం ఉంటారు. నీటి సరఫరాకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న ఇక్కడి నేతలు ప్రజలు అక్కడికి వెళ్లాల్సి వస్తోంది. సమస్యల పరిశీలన కోసం అధికారులు సైతం అక్కడి నుంచి ఇక్కడకు రావాల్సి వస్తుంది. ఈ దృష్ట్యా తమ వద్దనే అధికారులు ఉంటే సమస్యను తొందరగా పరిష్కారం అవుతాయని భావించిన కార్పొరేషన్ పాలకవర్గం వాటర్ వర్క్స్ విభాగానికి తమ పాత భవనంలో కొత్త భాగాన్ని కేటాయించాలని నిర్ణయించి ఆ మేరకు తీర్మానం చేసింది. అదేవిధంగా బడంగ్పేట్ కు ప్రత్యేకంగా ట్రాన్స్కో సెక్షన్ ఏర్పాటు చేసి ఏ యూనియన్ నియమించినందుకు ఏ ఈ తో పాటు ఇతర సిబ్బంది ఉంచడానికి సైతం కార్యాలయం అవసరం కావడంతో తమ కార్యాలయంలోని ఇంకొంత భాగాన్ని ట్రాన్స్కో కే కేటాయించాలని కౌన్సిల్లో తీర్మానించారు. పాత భవనం మొదటి అంతస్తులు సదరు రెండు విభాగాలు (వాటర్ వర్క్స్ ట్రాన్స్కో) తమ కార్యాలయాలు ఏర్పాటు చేసుకోవచ్చునని తీర్మానంలో పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ ను మాత్రం అత్యవసర వినియోగం నిమిత్తం మునిసిపల్ అధీనంలోనే ఉంచుకోవాలని పలువురు మేరకు నిర్ణయించారు. తమ ఆధీనంలోనే పెట్టుకుని అవసరమైనప్పుడు మెప్మా సిబ్బంది సమావేశాలకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.బాలాపూర్ తాసిల్దార్ కార్యాలయం కోసం కలెక్టర్ లేఖ బడంగ్పేట్ పాలకవర్గం కౌన్సిల్ లో తీర్మానం చేసిన తరువాత జిల్లా కలెక్టర్ నుంచి మున్సిపల్ అధికారులకు ఒక లేఖ అందింది. పాత భవనాన్ని బాలాపూర్ తాసిల్దారు కార్యాలయానికి కేటాయించాలని ఆ లేఖలో కలెక్టర్ కోరారు. కలెక్టర్ లేఖను కూడా స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ఆమోదించడం జరిగిందన్నారు. ప్రస్తుతం తాసిల్దార్ కార్యాలయం బాలాపూర్ లోని పాత గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇరుకిరుకు గదుల్లో కొనసాగుతోంది. సుమారు 25 నుండి 30 వరకు సిబ్బంది పనిచేస్తూ ఆ కార్యాలయంలో ఓకే బాత్రూం ఉండడం ఆ సిబ్బందికి చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారనిపలువురు తెలిపారు. అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నో విభాగాలకు చెందిన ప్రతి ఒక్కరికి ఎన్నో పనులతో ముడిపడిన కార్యాలయం ఆ కార్యాలయానికి ఎలాంటి బస్సు సౌకర్యం లేకపోవడం, కొత్తగా ఎవరైనా బాలాపూర్ మండల్ ఆఫీస్ కు రావాలంటే వచ్చిన వ్యక్తులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బడంగ్పేట్ మున్సిపాలిటీ పాత భవనం అందరికీ అందుబాటులో ఉంటుందని పలువురు వారు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు నూటికి నూరు శాతం బడంగ్పేట్ మున్సిపల్ పాత భవనమే ఏర్పాటు చేయాలని కోరారు. కాళీ అయినా బడంగ్పేట్ మున్సిపల్ కార్యాలయం తమకు కావాలని తాసిల్దార్ జిల్లా కలెక్టర్ ను కోరడంతో ఆ మేరకు కలెక్టర్ కార్పొరేషన్ కు లేఖ రాశారు. అయితే అప్పటికే తాము వాటర్ వర్క్స్ ట్రాన్స్కో కార్యాలయాల కోసం భవనం కేటాయించడానికి తీర్మానం చేసినందున తహసిల్దార్ కార్యాలయానికి ఇవ్వలేమని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు . స్వయాన కలెక్టర్ లేఖ రాసినందున సదరు భవనాన్ని ఎలాగైనా తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించాల్సిందేనని రెవెన్యూ అధికారులు పేర్కొంటున్నారు. దీనితో ఈ భవనం కేటాయింపు అంశం సందిగ్ధంగా మారి ప్రభుత్వ శాఖల మధ్య రచ్చకు దారితీస్తోంది. కౌన్సిల్ తీర్మానానికి కట్టుబడి ఉండాలో లేక కలెక్టర్ లేఖ కు ప్రాధాన్యత ఇవ్వాలో తేల్చుకోలేక మునిసిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు తలలు పట్టుకుంటున్నారు. ఆయా విభాగాలు సైతం మునిసిపల్ పాత భవనం కోసం ఎవరి స్థాయిలో వారు పట్టుబట్టి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. మరి చివరకు ఈ భవనం ఎవరి పాలు అవుతుందో వేచి చూడాల్సిందే.....!

## సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరానికి విశేష స్పందన



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతి పరిధి జెఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో శ్రీ ధనలక్ష్మి ఆప్టికల్స్ వారి సౌజన్యంతో సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచితి కంటి వైద్య శిభిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిభిరంలో సుమారు 60 మంది వృద్దులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపి శంకర్ యాదవ్, శ్రీ ధనలక్ష్మి ఆప్టికల్స్ ఆప్టోమెట్రిస్ట్ రాజేష్ గౌడ్, సురక్ష సంఘం సభ్యులు బాబన్న, సత్యనారాయణ, యాకుబ్, మహేష్, కానీవాసులు, వృద్దులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో రూ. లక్షా 35 వేల ఎల్.ఓ.సి అందజేత



మాడ్గుల, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 21): మాడ్గుల మండలం నాగిల్ల గ్రామానికి చెందిన ఉడుతల జంగమ్మకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో తెలంగాణ ప్రభుత్వం మంజూరుచేసిన ఒక లక్షా 35 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ మేరకు నాగిల్ల మాజీ సర్పంచ్ పల్లేటి జంగయ్య , కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాలకూర్ల బాల్ రాజ్ గౌడ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉడుతల నందీశ్వర్ గౌడ్ లు స్థానిక నాయకులతో కలిసి ఉడుతల జంగమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షులు యాచారం సత్యనారాయణ , యూత్ కాంగ్రెస్ నాయకులు వడ్డెమోని రాధాకృష్ణ, ఉడుతల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి బయటికి వెళ్లిన వృద్దుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్21):ఇంటి నుండి బయటికి వెళ్లిన వృద్దుడు అదృశ్యమైన సంఘటన పహాడిషరీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీకి చెందిన బేజీగాము వేణుగోపాల్ చారి పెద్ద సోదరుడు బెజిగాము దశరథ్ చారి వయస్సు 56 సంవత్సరాలు.శ్రీరామ కాలనీలో కార్పెంటర్ పనిచేస్తూ ఒంటరిగా ఉంటున్నాడు. ఈనెల 16 సుమారు 9 గంటలకు ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ విషయంపై అతని సోదరుడు అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో వెతికిన ఫలించలేదు.కావున తగు చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీజేవైఎం జిల్లా ఉపాధ్యాక్షునిగా బస్వా రఘు గౌడ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 21) :రంగారెడ్డి జిల్లా బీజేవైఎం ఉపాధ్యాక్షునిగా మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామానికి చెందిన బస్వా రఘు గౌడ్ యువమోర్చా జిల్లా అధ్యక్షులు టి యాధిష్ ఏకగ్రీవంగా ఎన్నికైన్నట్లు తెలిపారు. ఆదివారం ఓ పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా రఘు గౌడ్ మాట్లాడుతూ..రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి విజయం కోసం తమవంతు కృషి చేస్తానని తెలిపారు.తన పై నమ్మకంతో బాధ్యత అప్పగించిన బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు యాధిష్,బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, అనంతయ్యగౌడ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

## తిరుమలలో మొక్కు తీర్చుకున్న మాజీ సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం దంపతులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మండల సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షురాలు.ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి.విజయం సాధించిన సందర్భంగా తిరుమల తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం సన్నిధిలో అనుకున్న మొక్కుబడినీ తీర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం దంపతులు మాట్లాడుతూ త్వరలో జరగాబోయే ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున. మహబూబ్ నగర్ నుండి పోటీచేస్తున్న చల్లా వంశీచంద్ రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి పోటి చేస్తున్న డా .మల్లు రవి లు భారీ మెజారిటీతో గెలుపొందేలా చూడాలని వేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్టు వారు తెలిపారు.

## గ్రామీణ ప్రాంతాల్లో సమాచార హక్కు చట్టం బలోపేతం చేయాలి

**- మాజీ సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు**



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21): గ్రామీణ ప్రాంతాల్లో సమాచార హక్కు చట్టం బలోపేతం చేయాలని మాజీ సమాచార కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు ప్రజలకు పిలువునిచ్చారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మున్నూరు కావు భవనంలో సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడానికి సమాచార హక్కు చట్టం సామాన్య ప్రజలకు ఉపయోగపడుతుందని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం సక్రమంగా అమలు జరగపోవడం వల్ల ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టంపై నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టం పై మరింత అవగాహన కొరకు వికాస సమితి సభ్యులను సంప్రదించాలని ప్రజలను కోరారు. యువతి యువకులు అందరూ అవినీతిని ప్రశ్నించే తత్వం నేర్చుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కుర్షిద్, విద్యాసాగర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్ రాథోడ్‌లు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాలి

## • పీర్జాదిగూడ నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



టీఆర్ఎస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశంలో
పాల్గొన్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21): ప్రతి కార్యకర్త సైనికుల పనిచేయాలని పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ సమన్వయ కమిటీ అధ్యక్షునిగా మునికుంట్ల కిరణ్ కుమార్ గౌడ్ ఎన్నికయ్యారని తెలిపారు. నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నూతన సమన్వయ కమిటీల సమావేశం మేడిపల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణుల అభిప్రాయాలు, సూచనలు సేకరించిన అనంతరం అందరి ఆమోదంతో డివిజన్ సమన్వయ కమిటీ అధ్యక్షుడిగా కిరణ్ కుమార్ గౌడ్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని అత్యధిక మెజారిటీ తో గెలిపించడంలో ప్రతి కార్యకర్త సైనికులవలె పని చేయాలని కోరారు. తెలంగాణ నినాదం పార్లమెంట్లో వినిపించాలంటే బీఆర్ఎస్ గులాభీ జెండా రెపరెపలాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య, మదుసూధన్ రెడ్డి, ఎంపల్ల అనంత రెడ్డి, హరిశంకర్ రెడ్డి, నాయకులు బండారి రవీందర్, మనోరంజన్ రెడ్డి, జావీద్ ఖాన్ రఘువర్ధన్ రెడ్డి, జోగి రెడ్డి, దుబ్బాక నరేందర్ గౌడ్, గుండ్ల పల్లి సత్యనారాయణ గౌడ్, ప్రదీప్ కుమార్, ప్రమోద్ కుమార్ రాజు, మల్లేష్ యాదవ్, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

## పట్నం సునీత మహేందర్ రెడ్డిని

# ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధీ భాద్యత మాదే...

మొదటిపేజీ తరువాయి... అనంతరం మైనంపల్లి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... గ్రేటర్లో కాం గ్రెస్ గెలవకపోవడం బాధగాఉందన్నారు. మంచి చేస్తారని నమ్మి ప్రజలు బీఆర్ఎ స్కు ఓటు వేసి మోసపోయారన్నారు. గెలిచిన టీఆర్ఎస్ఎమ్మెల్యేలు నియోజక వర్గంలో తిరగడమే మనేశారన్నారు. మల్కాజి గిరి ఎంపీ గా పోటీ చేస్తున్న ఒక మహిళను ఢిల్లీకి పంపించాలని ప్రజలను కోరారు. ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేయించే పూర్తి బాధ్యత మాదేనన్నారు. ఎంపీని గెలిపించుకుంటే అభివృద్ధి చేసి చూపిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి కూడా మాట ఇచ్చారన్నారు. దళిత బంధు అని చెప్పి వాళ్ల పార్టీ మనుషులకే 100 ఇచ్చి అందరికీ ఇచ్చామని గొప్పలు చెప్పుకు ంటున్నారు. ఊరుకోక్క దళిత బంధు కూడా ఇవ్వలేదని చెప్పారు. సోనియా తెలంగాణ ఇచ్చిన తర్వాత టీఆర్ఎస్ పార్టీని విలీనం చేస్తానని చెప్పి మోసం చేశా రని గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డిని చాలాఇబ్బంది పెట్టారన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 24 మంది టచ్లో ఉన్నారంటున్నారని దొంగ మాటలు చెబుతున్నారన్నారు. కానీ బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్నారు. అన్ని మతాలను గౌరవించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఈ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు గెలువబోతున్నమని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి, మాజీ జడ్పిటీసీ బాలేష్,తూముకుం ట మున్సిపల్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 770వ ర్యాంక్ సాదించిన

# మహమ్మద్ అష్ఫక్‌కు సన్మానం



దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 21): దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఆల్ ఇండియా లెవల్లో 770 ర్యాంక్తో ఐఆర్ఎస్ పోస్ట్ యొక్క కేటగిరిలో ఉత్తీర్ణులైన మహమ్మద్ అస్పక్ దాదాపూర్ గ్రామం తరపు నుండి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉన్నత ఆశయం కలిగి ఉండి ఉన్నత విద్య కొరకు ఉచిత సలహా సహకారాలు నా వంతు కృషిగా అందజేస్తానని మహమ్మద్ అస్పక్ తెలిపినారు. గ్రామ సర్పంచ్ కృష్ణ మాట్లాడుతూ అతి చిన్న వయసులో గొప్ప ఆశయం కలిగి ఉన్నత ఉద్యోగ పదవులు పొందిన మహమ్మద్ అస్పక్ మన గ్రామానికి రావడం ఎంతో సంతోషదాయకమని ఇట్టి సాధించిన విజయం దాదాపూర్ గ్రామ యువకులకు ఆదర్శమని సంతోషం వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కృష్ణ, ఉప సర్పంచ్ గాఫ్ఫర్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారమే లక్ష్యంగా

# అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చారు

మొదటిపేజీ తరువాయి... దేశంలో సంకీర్ణ రాజకీయాలకు స్వస్తి పలికి 2014లో బీజేపీ 273 సీట్లతో సొంతంగా సీట్లు సాధించిందని ఈ దాపాలో ఆ సంఖ్య 400 చేరుతుందని తెలిపారు.అప్పు తెస్తే గాని గడవని భారత దేశ ఆర్థిక వ్యవస్థను ఆ పరిస్థితి నుండి ప్రపంచంలో ఐదవ స్థానంకి మోడీ తీసుకువచ్చారని మరోసారి ఆయన ప్రధానమంత్రి అయితే మూడో స్థానానికి తీసుకు వస్తారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేసిన మాట వాస్తవం అయితే దేశంలో కనీసం టాయిలెట్స్ లేకుండా ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. పదేండ్ల పాలనలో 12 కోట్ల టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మగౌరవం బీజేపీ ప్రభుత్వం కాపాడిందని అన్నారు. మల్కాజిగిరి సంపూర్ణ అభివృద్ధి బీజేపీ తోనే సాధ్యమవుతుందని 38 లక్షల ఓటర్లు ఉన్న ఈ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిని నేరుగా కలిసే అవకాశం ఉండదు కాబట్టి ఓటర్లే కథానాయకులై గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలోని అస్మద్ పేట లో? పప్పు పటేల్ నివాసంలో స్థానికులు ఏర్పాటుచేసిన బ్రేక్ ఫాస్ట్ మీటింగ్ కి హాజరైన ఈటల రాజేందర్.. కంటోన్మెంట్ బీజేపీ అభ్యర్థి వంశ తిలక్, బీజేపీ నాయకులు మాధవరం కాంతారావు, ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్, స్థానిక బీజేపీ నేతలు, అపార్ట్మెంట్ వాసులు, మార్వాడీ, వైశ్య సంఘాల ప్రతినిధులు, బోయినపల్లి నగర శాఖ సభ్యులు పలువురు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి ఈటెల

## కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నామినేషన్ విజయవంతం చేయాలి

## • మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) :భారతీయ జనతా పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం పిలుపునిచ్చారు. ఆదివారం చేవెళ్లలో బీజేపీ ముఖ్యనాయకులతో నామినేషన్ ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎంపీ అభ్యర్థి విశ్వేశ్వర్‌రెడ్డిని ఆశీర్వాదించేందుకు నియోజకవర్గంలోని బీజేపీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సూచించారు. ఉదయం 8గంటలకు చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్‌కు రావాలని, ర్యాలీగా వెళ్లి కాళీమందిర్‌లో పూజ కార్యక్రమం నిర్వహించి అక్కడి నుంచి రాజేంద్రనగర్‌లోని నామినేషన్ కార్యాలయానికి తరలివెళ్లాలని సూచించారు. ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పాండురంగారెడ్డి, జిల్లా కార్యదర్శి గుండన్నగారి వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి, నాయకులు మల్గారి రమణారెడ్డి, విఠల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శర్వలింగం, ఆంజనేయులు, మాజీ సర్పంచులు మాణిక్యరెడ్డి, యువనాయకులు వైభవ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఉగాది పురస్కారం అందుకున్న

# కూచిపూడి నృత్య కళాకారుని మోక్షాదృతి



నాట్య గురువు ఝాన్సీ రామ్
చేతుల మీదుగా అవార్డు
తీసుకుంటున్న మోక్షతృతి..

ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 21): ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్‌కి చెందిన మోక్షాదృతి అద్వైత ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాలలో భాగంగా నిర్వహించిన శాస్త్రీయ నృత్యోత్సవ కార్యక్రమంలో పాల్గొని అద్భు తంగా నృత్యం చేసి ప్రశంసలు అందుకుని అవార్డును సొంతం చేసుకుంది. నగరంలోని అబిడ్స్‌లో గల తెలంగాణ సారస్వత పరిషత్‌లో ఉగాది పురస్కారాలు, శాస్త్రీయ నృత్యోత్సవాల కార్యక్రమం అద్వైత ఆర్ట్స్ అకాడమీ అధినేత వినయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. నాట్య గురువు డాక్టర్ ఝాన్సీ రామ్ శిష్య బృందం లోని 150 మందికి పైగా నృత్య కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రదర్శనలు ఇచ్చారు. ఈ ప్రదర్శనలో నృత్య కళాకారుని మోక్షాదృతి అద్భుతంగా ప్రదర్శన నిర్వహించి



ఉగాది పురస్కాలలో భాగంగా నిర్వహించిన నృత్యోత్సవ కార్యక్రమంలో
నృత్యం చేస్తున్న నాట్య కళాకారుని మోక్షాదృతి..

అభినందనలు పొందారు. ఈ సందర్భంగా ప్రముఖ టీవీ నటులు, బహుముఖ ప్రజ్ఞాశాలి లోహిత్ కుమార్, అకాడమీ అధినేత ప్రణయ్ కుమార్ నీరటి, కార్యదర్శి ప్రవల్లిక లు అవార్డును అందజేశారు. కష్టపడి అభ్యాసన చేస్తే ప్రపంచ స్థాయిలో రాణించి గుర్తింపు పొందుతారని లోహిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాట్య గురువులు, నృత్య కళాకారులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ జలమండలి అధికారుల నీటి వ్యాపారంపై మండిపడ్డ కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు నీటి వ్యాపారం చేస్తున్నారని కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని జలమండలి అధికారులకు ప్రజలకు నీటి సరఫరా చేసి సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. అసలే ఎండలు తీవ్ర స్థాయిలో ఉండటం వల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో ప్రజలు జలమండలి నుంచి సరఫరా అయ్యే నీటిపై ఆధారపడుతున్నారు. ఈ సమయంలో జలమండలి శాఖ ప్రజలకు సరిపోయే నీటిని సరఫరా చేయాల్సింది పోయి వారే ట్యాంకర్ల రూపంలో ప్రతి రోజు వందల కొద్ది ట్యాంకర్లను అక్రమంగా అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఈ విషయాన్ని జలమండలి అధికారులు నిలదీయగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి ట్యాంకర్లను పంపిస్తున్నామని చెబుతున్నారు. అసలు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారు ఎంత మంది అక్రమంగా ఎన్ని ట్యాంకర్లు అమ్ముకుంటున్నారు ఎలాంటి వివరాలు లేవని తెలిపారు. అలా కాకుండా కార్పోరేషన్ పరిధిలో నివసించే ప్రజలకు సరిపోవు మంచినీటిని సరఫరా చేసి అనంతరం ట్యాంకర్లను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జలమండలి అధికారుల వ్యవహార శైలీమారకపోతే జలమండలి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ప్రజలకు సరిపోవు నీటిని సరఫరా అయ్యేంత వరకు ఉపేక్షించమని ఉద్ఘాటించారు.



## 31 డివిజన్‌లో బాలాజీ నగర్ వాసులు గడ్డం రంజిత్ రెడ్డికి మద్దతుగా పారిజాత ప్రచారం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): 31వ డివిజన్లోని బాలాజీ నగర్ వాసులు లోకసభ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి సంపూర్ణంగా మద్దతు తెలుపుతున్నట్లు పారిజాత ప్రచారం.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 31 వ డివిజన్ బాలాజీ నగర్ లో లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని గెలిపించాలని కాలనీవాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి పాల్గొన్నారు. పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ.... కాంగ్రెస్ని గెలిపించుకోవడానికి ఒకే తాడుపై కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డికీ సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నట్లు హామీలు ఇచ్చారు. పారిజాత రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ను నమ్ముకున్న ప్రతి ఒక్కరికి అండదండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, చంద్రపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, రాకేష్, భాస్కర్ రెడ్డి, గిరి ముదిరాజ్, కాలనీవాసులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవం

### -ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికచింతన అలవర్చుకోవాలి -యువనాయకులు దయాకర్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) :చేవెళ్ల మండలం రామన్నగూడ గ్రామంలో ఆదివారం బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం గ్రామస్థులు కన్నుల పండువగా నిర్వహించారు. గ్రామ యువనాయకులు పెద్దోళ్ల దయాకర్ దంపతులు, గ్రామ పెద్దలు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల యువనాయకులు కావడి తిరుపతిరెడ్డి, గ్రామస్థులు బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. పంచాహ్నిక ప్రతిష్టాపన సహిత హనుపత్ ప్రీతి సహస్ర మన్యుసూక్త మహాయాగం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా పెద్దోళ్ల దయాకర్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామాల్లో నిర్వహించడం వల్ల గ్రామంలో స్నేహసంబంధాలు మెరుగుపడుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్థులు, మహిళలు తదితరులు ఉన్నారు.



## నేటి బాలురే రేపటి పౌరులు

### నారాయణ స్కూల్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్21):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ నారాయణ స్కూల్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ప్రైమరీ విద్యార్థులు ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఉన్నత తరగతులకు వెళ్లడమే ఈ గ్రాడ్యుయేషన్ డే ముఖ్య ఉద్దేశమని స్కూల్ జిఎం గోపాల్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.విద్యార్థులు అంచలంచలుగా ఎదగాలని విద్యార్థులకు తమ ఆశీస్సులను పలికారు.భవన నిర్మాణానికి పునాది ఎంత ముఖ్యమో,పాఠశాల విద్యా ప్రగతి అభివృద్ధి చెందడానికి కిడ్స్ అంతే ముఖ్యమన్నారు. విద్యార్థులలో ఉన్న సృజనాత్మక వెలికి తీయడం కోసం కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ప్రశంసించారు.అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏజీఎం రవీంద్రబాబు,సీఈఓ మనోహర్ రెడ్డి,ఆర్అండ్ డి మహేశ్వరి,సి ఓ వాణి,స్వప్న, ప్రిన్సిపల్ రవికుమార్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

## సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో మృతి చెందిన నిరుపేద వ్యక్తి మృతదేహానికి అంతిమ సంస్కారాలు



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద వ్యక్తి మృతదేహానికి సురక్ష సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతి పరిధి జెఎన్‌ఎన్‌యూఆర్‌ఎంలో నివాసం ఉండే యాదయ్య గౌడ్ (63) అనారోగ్యంతో మృతిచెందాడు. అప్పటికే మృతుడి కూతురు సైతం తన భర్తను కోల్పోయి పుట్టింటి వద్దనే ఉంటుంది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో తల్లి, కూతురు దిక్కుతోచని స్థితిలో ఇంటి ముందు మృతదేహాన్ని పెట్టుకొని ధీనంగా ఉన్నారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో మృతుడి బంధువులు సురక్ష సేవా సంఘాన్ని సంప్రదించారు. వెంటనే స్పందించిన సురక్ష సేవా సంఘం ప్రతినిధులు గ్రూపు సభ్యుల నుంచి విరాళాలు సేకరించి రూ.10 వేలు మృతుడి భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా సురక్ష సేవా సంఘం ప్రతనిధులు మాట్లాడుతూ తమ సంస్థను 2017లో ఏర్పాటు చేశామని అప్పటి నుంచి అనేక అనాథ, నిరుపేద మృతదేహాలకు అంత్యక్రిలు నిర్వహించామన్నారు. ఇప్పటి 100 మృతదేహాలకు అంతిమ సంస్కారాలు నిర్వహించమని తెలిపారు. కాగా అంత్యక్రియలకు ఆర్థిక సహాయం చేసిన సురక్ష సేవా సంఘం ప్రతినిధులకు మృతుడి భార్య, కూతురు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురక్ష సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిక్కర గోపి శంకర్ యాదవ్, సురక్ష సేవా సంఘం సభ్యులు బాబన్న, సత్యనారాయణ, యాకుబ్, మహేష్, కానీవాసులు, వృద్దులు పాల్గొన్నారు.

## నాటి గ్రామీణ సాంస్కృతిక కళలకు జీవం పోస్తున్న నేటి యువతరం

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : నాడు రైతులు వ్యవసాయం మీద తమ జీవనం సాగిస్తు ఆనాటి పురాణ గాథలను వీధి నాటకాలుగా ప్రదర్శిస్తు తమ కష్టాలను మరచిపోయేవారు. నేటి కంప్యూటర్ యుగంలో స్మాట్ ఫోన్‌లు ప్రతి ఒక్కరికి అందుబాటులోకి రావడంతో నాటి గ్రామీణ ప్రాంత సాంస్కృతిక కళలు అంతరించి పోతున్న తరునంలో నేటి యువత ముందుకోచ్చి ప్రదర్శించడం అభినందనీయని బిఆర్ఎస్ జిల్లా నాయకులు సిఎల్ శ్రీనివస్‌యాదవ్ అన్నారు. మండల పరిదిలోని చౌధర్‌పల్లి గ్రామంలో గత మూడు రోజులుగా ఎల్లమ్మ నాటకం ప్రదర్శంచడం జరిగింది. ఈ యొక్క నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల సీఎల్ శ్రీనివాస్ యాదవ్ సందర్శించి తన వంతు సహకారంగా నాటక ప్రదర్శనకు 5016 రూపాయలు అందజేయడం జరిగింది. అదేవిధంగా గ్రామ మాజీ సర్పంచ్ ధ్యాసముని చంద్రయ్య 3వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటసి భగవాన్ రెడ్డి, మలగని నరసింహ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, రాములు, కృష్ణయ్య, వెంకటయ్య, పరశురాములు, రాములు, కృష్ణ, వెంకటయ్య, కుమార్, కిరణ్, తదితరులు పాల్గోన్నారు.

## ఈనెల 24న రక్తదాన శిబిరం....

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) :సంత్ నిరంకారి సత్సంగ్ చేవెళ్ల మండల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 24న రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు సంత్ నిరంకారి సత్సంగ్ భవనంలో రక్తదాన శిబిరం కొనసాగుతుందని, మరిన్న వివరాలకు 9963355234, 9849815880లకు సంప్రదించాలని కోరారు.

# నేటి నుండి కాళికాదేవి బ్రహ్మోత్సవాలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః కుల్కచర్ల మండల శివారులోని కళమ్మ దగ్గర కొలువైన కాళికాదేవి బ్రహ్మోత్సవాలు నేటి నుండి మూడు రోజుల వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 22న సోమవారం సాయంత్రం శ్రీ కాళికదేవి అమ్మవారిని కుల్కచర్ల గ్రామం నుండి దేవాలయం వద్దకు ఊరేగింపుగా తీసుకొని రావడం జరుగుతుంది. 23న పౌర్ణమి మంగళవారం ఉదయం అఖండ దీపారాధన, శ్రీ గణపతి పూజ, ధ్వజారోహణం, శ్రీ కాళికదేవి అమ్మవారికి పంచామృతాభిషేకం, అష్టోత్తర శతనామావళి పూజ, శ్రీ హనుమాన్ జయంతి సందర్భంగా ఆంజనేయస్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు జరుగును. తదుపరి మధ్యహ్నాం అన్నప్రసాద వితరణ, సాయంత్రం శకటోత్సవము (బండ్లు) మరియు బోనాల ఉత్సవము జరుగును. రాత్రికి సత్సంగము, భజన కార్యక్రమములు జరుగును. తెల్లవారుజామున రథోత్సవము (తేరు) నిర్వహించనున్నారు. 24న బుధవారం రోజు ఉదయం శ్రీ కాళికదేవి అమ్మవారికి అష్టోత్తర శతనామావళి పూజ తదుపరి కుంకుమార్చన మరియు సాయంత్రం పల్లకి సేవా అమృతస్నానం. మంగళహారతితో కార్యక్రమం సమాప్తమగును, సాయంత్రం అమ్మవారి ఉత్సవ మూర్తిని కుల్కచర్ల గ్రామమునకు గొనిపోవుట కార్యక్రమంలో నిర్వహించనున్న ట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలకు కాళికాదేవి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# తెలంగాణ దళిత బహుజన బిడ్డలకు
# బిజెపి, బీఆర్ఎస్ రెంటితో మోసమే...

## కీసర విలేకరుల సమావేశంలో రాపోలు రాములు



కీసర,మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల బిడ్డలను బిఆర్ఎస్, బిజెపి పార్టీలు తీరని మోసం చేస్తున్నాయని ప్రజలందరూ మేల్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర అంబేడ్కర్ సంఘాల నాయకులు రాపోలు రాములు పిలుపునిచ్చారు. ఆదివారం కీసర పత్రికా విలేకరుల సమావేశంను ఏర్పాటు చేసి మండల అంబేడ్కర్ సంఘం సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు...10 ఏళ్ల పాటు అటు కేంద్రంలో బిజెపి ఇటు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు పాలించిన దళిత గిరిజన మైనారిటీ బడుగు బలహీన వర్గాలను నమ్మించి మోసం చేశాయని విమర్శించారు. తెలంగాణకు మొదటి ముఖ్యమంత్రి దళితుడిని చేస్తానని నేను కాపల కుక్కలా ఉంటానని చెప్పిన కేసీఆర్ దళితులను మోసం చేస్తే భేటీ పడావో... బేటి బచావో అనే నినాదంతో ఆడపిల్లను మోడీ మోసం చేశారన్నారు. అంతర్జాతీయ ఒలంపిక్స్ క్రీడలో భారత క్రీడాకారినిలో దేశం కోసం మెడల్స్ సాధించి తీసుకొస్తే బిజెపి నేత వారిని లైంగికంగా వేధిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదన్నారు. మనీపూర్ లో మహిళలను నగ్నంగా హింసిస్తూ ఉరేగిస్తే చర్యలు ఎక్కడని నిలదీశారు. ఉత్తర ప్రదేశ్‌లోని అత్రాస్ జిల్లాలో దళిత బిడ్డను నలుగురు వ్యక్తులు అతి కిరాతకంగా అత్యాచారం చేసి నాలుక కోసినా స్పందించకపోవడమేనా భేటీ పడావో బేటి బచావో అనే నినాదానికి సమాధానం నిలదీశారు. ఈరోజు దేశంలో బిజెపి పరిపాలనలో దళిత బడుగు బలహీన వర్గాల చెందిన వారికి రక్షణ నే లేకుండా పోయిందన్నారు. పంజాబ్ లో రైతులు 15 నెలలపాటు పంట గిట్టుబాటు ధర కోసం పోరాడితే కనీసం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శి ంచారు. నేడు దేశ వ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ బిజెపికి మద్దతుగా నిలిచేందుకు తెలంగాణలోని 17 స్థానాలకు డమ్మీ అభ్యర్థుల ను పెట్టిందని విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. వ్యాపారం పేరుతో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రంను తలదించుకునేలా కేసీఆర్ బిడ్డ కవిత చేసిన లిక్కర్ స్కాం చెప్పుకునేందుకు సిగ్గుగా ఉందన్నారు. భారత రాజ్యాంగంను మేము మార్చలేం అని చెప్పున్న బిజెపి పార్టీ 400 స్థానాలు సాధిస్తే రాజ్యాంగం ను తిరిగి రాస్తామని అందులోని కొందరు నేతలు చెప్పడం దేనికి సంకేతం అని ఆయన నేరుగా ప్రశ్నిస్తున్నారు. సమావేశంలో కీసర మండల అంబేత్కర్ సంఘం అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుజ్జుక నర్మదా పరుశురాం, మండల అంబేత్కర్ సంఘం సభ్యులు బక్కని కుమార్, పార్నంది వేణుగోపాల్, కానుకుంట్ల శ్యాం కుమార్, సంతోష్, నవీన్, సుధాకర్,శంకరయ్య పలువురు పాల్గొన్నారు

## ట్రైన్‌లో మర్చిపోయిన ఫోన్‌ను తిరిగి ప్రయాణికుడుకి అందజేసిన ఆర్పిఎఫ్ సిఐ రాజేంద్రప్రసాద్




వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21)ః ట్రైన్‌లో మర్చిపోయిన ఆపిల్ ఫోన్ ను తిరిగి ప్రయాణికుడుకి వికారాబాద్ రైల్వే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పిఎఫ్) సిఐ రాజేంద్రప్రసాద్ ఆదివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. శుక్రవారం సాయంత్రం ప్రయాణికుడు హనాన్న అబూబాకర్ తాండూర్ రైల్వే స్టేషన్ లో దిగాడు. రైలులో తన విలువైన ఆపిల్ సెల్ ఫోన్ ను మర్చిపోయినట్లు ఆర్పీఫ్ హెడ్ కానిస్టేబుల్ ఎండి గఫార్ కు తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ గఫార్ వెంటనే సిబ్బందికి అప్రమత్తం చేశారు. వికారాబాద్ లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఇషాక్ అలీ ఆపిల్ మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం బాధితునికి సమాచారం అందజేశారు. కాగా ఆదివారం బాధితునికి ఆపిల్ ఫోన్ ను సిఐ రాజేంద్ర ప్రసాద్ అందజేశారు. ఆర్పీఫ్ చురుకైన చర్యను తాను మెచ్చుకుంటున్నానని, తన అధిక విలువైన మొబైల్ ఫోన్‌ను భద్రపరచడమే కాకుండా, దానిలో ఉన్న మరింత విలువైన ముఖ్యమైన డేటాను కూడా భద్రపరిచిందని, ఇది చాలా అవసరమని అన్నారు. తాను లాజిస్టిక్స్ ఆడిట్‌తో వ్యవహరిస్తున్నందున కోరమండల్ సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేస్తానని చెప్పారని చెప్పారు.ఫోన్‌ను స్పష్టమైన రసీదు చూసి యజమానికి అప్పగించారు. ఆపరేషన్ అమానత్ కింద 2024 సంవత్సరంలో 22 కేసులలో 4 లక్షల 65 వేల 800 విలువైన వస్తువులను ప్రయాణీకులకు తిరిగి అందజేసినట్లు చెప్పారు. ఇది చాలా సద్భావనను పెంపొదిస్తుందని, ప్రయాణీకులలో విశ్వాసాన్ని పెంచుతుందని ఆయన చెప్పారు. ఈ ఆపరేషన్ అమానత్ ఆపరేషన్ కింద రైళ్లు, రైల్వే ప్రాంగణాల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న సిబ్బంది యొక్క చురుకుదనాన్ని, ప్రయాణీకులకు ప్రయాణానికి సురక్షితమైన వాతావరణాన్ని అందించడమే ఆర్పీఫ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

# విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించేలా టెలీ – మానస్ సేవలు

● జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః ఇంటర్ విద్యార్తులకు ఈ నెల 24 న ప్రథమ,ద్వితీయ సంవత్సరాల పరీక్ష ఫలితాలు వెల్లడైయ్యే అవకాశం ఉన్నందున ప్రతి విద్యార్థికి స్ట్రెస్, భయాందోళనలు తొలగించేందుకు 'టెలీ – మానస్' అనే కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 14416 అనే నంబర్ కు ఫోన్ చేసి విద్యార్థులు తమ ఒత్తిడిని తగ్గించుకోవచ్చని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రఘు నాథ స్వామీ సూచిస్తున్నారు. అంతేకాకుండా ప్రత్యేకంగా సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులను నియమించిందని తెలిపారు. పరీక్షలు, ఫలితాల విషయంలో విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికావద్దనియూ టెలీ – మానస్ సూచిస్తోందని పేర్కొన్నారు.ఇంటర్ విద్యార్థుల్లో మానసిక స్థైర్యాన్ని నింపేందుకు టెలీ మానస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,. ఇంటర్ విద్యార్థులు ఎవరైనా ఒత్తిడికి గురైనట్లుగా అనిపిస్తే టెలీ మానస్ కు కాల్ చేసి నిపుణులతో కౌన్సెలింగ్ తీసుకోవచ్చని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనూ ఇంటర్ విద్యార్థులు, పేరెంట్స్‌కి ఉచితంగా సైకాలజిస్ట్ కన్సల్టేషన్ సౌకర్యం కల్పిస్తున్నట్లు,విద్యార్థుల తల్లి తండ్రులు కూడా విద్యార్థుల తో స్నేహ పూర్వకంగా ఉండి మనో ధైర్యం ఇవ్వాలని కూడా డా.రఘు నాథ స్వామి పేర్కొన్నారు.

## పరిగి అసెంబ్లీ యువమోర్చా
# కన్వీనర్ గడుసు మహిపాల్




నియామక పత్రం అందుకుంటున్న గడసు మహిపాల్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః భారతీయ జనతా పార్టీ పరిగి అసెంబ్లీ యువమోర్చా కన్వీనర్ గా సాల్వీడ్ గ్రామానికి చెందిన గడుసు మహిపాల్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర యువ మోర్చా జనరల్ సెక్రెటరీ గణేష్, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గడుసు మహిపాల్ మాట్లాడుతూ... పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి బిజెపిలో సరైన గుర్తింపు దక్కుతుందన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బిజెపి అభ్యర్థి విజయానికి కృషి చేస్తానని చెప్పారు. తనపై నమ్మకంతోఈ పదవి అప్పగించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద రావు, సీనియర్ నాయకులు ఘనపురం వెంకటయ్య గౌడ్, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

# అకాల వర్షంతో దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

● మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

పరిగి రూరల్ మేజర్ న్యూస్ (ఏప్రిల్ 09)ః పరిగి మండలంలోని ఇబ్రహీంపూర్ పెద్ద తండాలో వడగండ్ల వాన కారణంగా దెబ్బతిన్న పంటను మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ అధికారికి ఫోన్‌లో సంప్రదించి నష్టపోయిన పంటను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని కోరారు. తక్షణమే నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేల రూపాయలు సహాయం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్ ,పరిగి బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి ,పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్ ,సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు అశోక్ వర్ధన్ రెడ్డి ,జాక్ రవికుమార్ ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్ బాలయ్య, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, బాబా గ్రామస్తులుబి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు రైతులు, తది తరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

బషీరాబాద్ మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 21)ః బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన పూర్మ నర్సప్ప ఆదివారం మరణించారు. విషయం తెలుసుకున్న, తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి రూ. 5000, పట్లోళ్ల మహేందర్ రెడ్డి,(శంకు పటేల్) రూ. 3000 మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, భీమప్ప, అంజిలప్ప, నర్సింలు, ఈరప్ప రాజు, ఈరప్ప,మాదు,రామప్ప, రాజు, శివ, నర్సింములు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్‌పేట్ ప్రజలు కొండకు అండగా ఉండాలి

-144 కోట్ల భారతీయుల ఆశయాలు.. ఆకాంక్షలను నెరవేర్చాలి - భారతదేశ ఖ్యాతిని ప్రపంచ నలువైపులా విస్తరిస్తూ... - ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యం



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): ప్రధాని నరేంద్ర మోడీ దేశ భద్రతా ప్రగతి తో ముందుకు వెళుతున్నారని, నూట నలభై నాలుగు కోట్ల భారతీయుల ఆశయాలు ఆకాంక్షలు నెరవేర్చేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమని అందుకు బడంగ్పేట్ ప్రజలందరూ కొండ విశ్వేశ్వర్ రెడ్డికి అండగా ఉండాలని కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లో నాలుగు డివిజన్లకు చెందిన పోలింగ్ బూత్ స్థాయిలను కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి జోరాల ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు బూత్ కో ఆర్డినేటర్లు బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్యవర్గ సభ్యులు శంకర్ రెడ్డి కార్పొరేషన్ అధ్యక్షుడు చెరుకుపల్లి వెంకటరెడ్డి పాల్గొన్నారు. సమావేశం ఉద్దేశించి వెంకటరెడ్డి మాట్లాడుతూ... 144 కోట్ల భారతీయుల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమేనని పేర్కొన్నారు. గడిచిన 10 సంవత్సరాల పాలనలో భారతదేశ ఖ్యాతిని ప్రపంచం నలువైపులా విస్తరిస్తూ, దేశంలో ఉన్న అనేక పెండింగ్ సమస్యలను పరిష్కరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని కొనియాడారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ దేశంలో ఉన్న పేద ప్రజలందరికీ గరీబ్ కళ్యాణ యోజన పథకం కింద ఉచిత రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారు.కిసాన్ సామ్మాన్ నిధి, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంద్వారా రైతులకు గృహ నిర్మాణాలకు నిధులు ఇచ్చి, స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఇంటింటికి ఉచితంగా మరుగుదొడ్డిలను నిర్మించారనీ తెలిపారు. ఆత్మా నిర్భర భారత్ లో భాగంగా వీధి వ్యాపారాలకు పదివేల రూపాయలు ఉచితంగా అందజేసిన బిజెపి ప్రభుత్వం అన్నారు. రానున్న పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బూతు స్థాయి శక్తి కేంద్ర క్షేత్రంలో ఉన్న అధ్యక్షులు ప్రతి కాలనీలో ప్రతి ఇంటికి నరేంద్ర మోడీ పథకాలు వివరించాలని వెంక రెడ్డి తో పాటు శంకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, గడ్డం వెంకటేష్, పో రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి,నవారు శ్రీనివాస్ రెడ్డి, రావుల మల్లేష్, కళ్యాణ్ లక్ష్మారెడ్డి, కొంతం సంపత్ రెడ్డి, పన్నాల భార్గవ్ రెడ్డి కాలనీవాసులు బూతు స్థాయి సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాకు అండగా మహేశ్వరం

బీజేపీ రాష్ట్ర నాయకులు అందెల శ్రీరాములు యాదవ్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఏప్రిల్ 21): మహేశ్వరం నియోజక వర్గం ప్రజలు మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డికి అండా నిలవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు.ఆదివారం మహేశ్వరం మండల కేంద్రంలో ప్రధాని మోదీజీతోనే దేశ భద్రత ' ప్రగతి మహేశ్వరం పట్టణంలో 471వ బూత్‌లోఅధ్యక్షులు ఒగ్గు శ్రీశైలం, స్థానిక ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్, శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో కాలనీల్లో విస్తృతంగా ప్రచారం చేశారు.ఈ ఇంటి ఇంటి ప్రచారం అనంతరం అందెల మాట్లాడుతూ.....వచ్చే ఎంపీ ఎన్నికలు దేశం కోసం జరుగుతున్నాయని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం పట్టణంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.తొలుత ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజయం కోసం శ్రీ రాజరాజేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ కు ఓటు వేస్తే బుడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నారు.కాంగ్రెస్ కు ఓటు వేస్తే దేశం మరో దశాబ్దం దేశాభివృద్ధి వెనక్కి పోతుందన్నారు.అఖండ భారత్ సమగ్ర అభివృద్ధి ' భద్రతకు ప్రధాని నరేంద్రమోడీజీని మరోసారి ఆశీర్వాదించాలని ఓటర్లను కోరారు.దేశ భవిష్యత్ కోసం ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు శ్రీరాములు అందెల.ఈ కార్యక్రమంలో కాకి పరమేశ్ ముదిరాజ్, చింటు పోతురాజు, పంతులాల్ సంతు నాయక్, బూత్ అధ్యక్షులు అనప నరేష్, మోతే యాదయ్య మరియు చందు, నగేష్, కానాపురం రవి, కాకి గిరి, చిప్పిచెట్టి రాఘవేందర్, మోతా మల్లేష్, అత్తిలి నరసింహ, సత్యప్రసాద్, నమో శ్రీశైలం యాదవ్, సందుల గణేష్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలతోనె జైపాల్ యాదవ్ ప్రజల్లో విశ్వసనీయతను కోల్పోయారు

## వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21 )కల్వకుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ అబద్దాలతో నె ప్రజల్లో విశ్వసనీయత ను కోల్పోయారు.తన రాజకీయ జీవితంలో ఏనాడు వాస్తవాలు మాట్లాడరని అది ఆయన నైజమని ఈ విషయం కల్వకుర్తి ప్రజలందరికి తెలుసునని ఆమనగల్లు ఎంపీపీ అనితవిజయ్, వైస్ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లమల్ల జగన్ లు అన్నారు. అబద్ధపు మాటలతో ప్రజావిశ్వాసాన్ని కోల్పోయి ప్రజలు తిరస్కరించినా ఆయనలో మార్పు రాలేదని వారు పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అనితవిజయ్, అనంత రెడ్డి, జగన్ లు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇటీవల బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన వైస్ ఎంపీపీ జక్కు అనంత రెడ్డి, ఆకుతోటపల్లి ఎంపీటీసీ నిట్టమంగమ్మ నారాయణ లు తిరిగి బీఆర్ఎస్ కు వస్తామని తనకు ఫోన్ చేస్తున్నారు..! పార్టీలోకి తీసుకుందామా వద్దా అంటూ ఆమనగల్లు లో జరిగిన బీఆర్ఎస్ సమావేశంలో జైపాల్ యాదవ్ ఆపార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన తీరు ను వారు దుయ్యబట్టారు. బీఆర్ఎస్ కు భవిష్యత్తు లేదని గ్రహించి, పార్టీ విధానాలు నచ్చకే తనతో పాటు ఆకుతోటపల్లి ఎంపీటీసీ మంగమ్మనారాయణ లతో పాటు అనేక మంది పార్టీ కార్యకర్తలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ లో చేరడం జరిగిందని అనంత రెడ్డి పేర్కొన్నారు. బీజేపీ పార్టీలోకి పోదామని జైపాల్ యాదవ్ తమను రమ్మని కోరగా తాము తిరస్కరించినట్లు తెలిపారు. బీజేపీతో చర్చలు ఫలించక ఆ పార్టీలో ఉండిపోయిన జైపాల్ యాదవ్ మనోవేధనకులోనై తమపై తప్పుడు ఆరోపణ చేయడం సరికాదన్నారు సమావేశంలో. యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణనాయక్, మండల మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఖాదర్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వస్సుల మానయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కాలే మల్లయ్య, కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, , నాయకులు విజయ్ రాథోడ్, కొండల్, శేఖర్, సాయిలు యాదవ్, రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

-చేవెళ్లలో రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) ః కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి మద్దతుగా చేవెళ్లలోని భగత్‌సింగ్ కాలనీ, సీపీఐ కాలనీ, రంగారెడ్డి నగర్ కాలనీ, న్యూ జర్నలిస్టు కాలనీలో ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రంజిత్‌రెడ్డి చేవెళ్ల ఎంపీగా గెలిస్తే మన ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. రంజిత్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గుండాల రాములు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, మండల ఓబిసిసెల్ అధ్యక్షులు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్‌అధ్యక్షులు యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచులు పాండుగౌడ్, అనంత్‌రాములుగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు పడాల రాములు, మాజీ ఉపసర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, నాయకులు పెంటయ్యగౌడ్, రాంరెడ్డి, మల్లారెడ్డి, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

# హస్తం గూటికి తుర్కయంజాలు మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్, (మార్చి 21):కాంగ్రెస్ పార్టీతోనే అభివృాఎద్ధి సాకరమవుతుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి, ఇంజాపూర్ 14 వార్డు కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ పల్సం బచ్చయ్య గౌడ్ తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్,కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికె ఐలయ్య,కుంట గోపాల్ రెడ్డి,నోముల కృాఎష్ణ గౌడ్ సమక్షంలో చేరగా మల్ రెడ్డి రంగారెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేస్తున్న అభివృాఎద్ధి పనులకు ఆకర్శితుడై బిఆర్ఎస్ ను వదిలి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో, భువనగిరి ఎంపీ స్థానం నుండి పోటీ చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలువు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా శ్రమించాలన్నారు.ఎంపి ఎన్నికల్లో అధిక సీట్లు సాధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహుమానంగా ఇవ్వాలని కార్యకర్తలకు నిర్దేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ పిట్ట సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ దేవిరెడ్డి కమల్ రెడ్డి , సీనియర్ నాయకుడు సుంకోజు కృాఎష్ణ చారీ, ప్రేమ్ కుమార్, రాగ్యా నాయక్, దాసరి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21 )ఆమనగల్ పట్టణానికి చెందిన మాజీ ఎంపీటీసీ కాయితి చెన్నారెడ్డి హైమావతి కూతురు శ్రావ్య అవినాష్ వివాహం ఆదివారం ఓ.ఆర్.ఆర్ ఎక్సిట్-12 బొంగుళూరు క్రాస్ రోడ్ ప్రమిద కన్వెన్షన్ హాల్ లో జరిగింది. వివాహ వేడుకల్లో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని నూతన వదు-వరులను ఆశీర్వదించారు. ఆయన వెంటఅమనగల్లు మండల వైస్ ఎంపీపీ జక్కు.అనంత రెడ్డి, కడ్తాల్ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు రాజ్యాంగ పఠనం చేయాలి

**● విజయవంతంగ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 270వ ఆదివారం జ్ఞానమాల సమర్పణ ● అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, నత్తి మైసయ్య**



అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పిస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన సంఘం అధ్యక్షుడు నత్తి మైసయ్య

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః ప్రతి భారతీయుడు విధిగా రాజ్యాంగ పఠనం చేయాలని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య అన్నారు. ఈ మేరకు అయన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం ప్రతి ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ జ్ఞానమాల కార్యక్రమం 270 ఆదివారాలు విజయవంతంగా పూర్తి చేసుకుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని అన్నారు.

ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచిన ఇంకా అధిక శాతం జనాభాలో రాజ్యాంగం పట్ల అవగాహన లేదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కు ప్రాముఖ్యత తెలవకపోవడం విచారకరమని, దేశంలో అతి తక్కువ సంఖ్యలో ఉన్న కొన్ని కులాలు మాత్రమే రాజ్యాధికారాన్ని చేపట్టి మిగతా అన్ని వర్గాలను శాసిస్తున్నాయని అన్నారు. దళిత, గిరిజన, బహుజనులు దేశ జనాభాలో 80 శాతం ఉన్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఏ రంగంలోనూ అభివృద్ధి చెందలేదని, ప్రపంచంలో ఏ దేశంలో లేని రాజ్యాంగం భారత్ సొంత మని, కుల,మత,వర్గ,విభేదాలకు తావు లేకుండా పేద,ధనిక అనే తేడా లేకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ సమాన హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని చదివినపుడే అంబేద్కర్ కలలుగన్న భారతదేశ నిర్మాణం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు బుగ్గ మైసయ్య రాపోలు శ్రీరాములు రాజాసింగ్ చంచల నర్సింగరావు బండారి సాయి నత్తి విజయ్ కుమార్ బెక్కం శివ యేసు రాజు సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలన తీరుతో కాంగ్రెస్ పార్టీకి ప్రజలలో పెరుగుతున్న ఆధరణ – మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి

**● మాజీ వార్డు సభ్యురాలు ఓరుగంటి సరళ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు**



బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 21) : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారని, మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పి.సునితా మహేందర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయమని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి ధీమావ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ మండలం ప్రతాప్ సింగారం గ్రామంలో సుధీర్ రెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె రాజేష్ ఆధ్వర్యంలో కాచవాని సింగారం గ్రామం ముత్వెల్లిగూడకు చెందిన మాజీ వార్డు సభ్యురాలు ఓరుగంటి సరళ జగదీశ్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి గ్రామస్తులు, యువకులు దాదాపు వందమంది తో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వీరికి మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదివారం పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్ పార్టీని, బీజేపీ పార్టీని నమ్మలేని పరిస్థితి ఏర్పడిం దని, ప్రభుత్వ అభివృద్ధి నమూనాకు ఆకర్షితులై పెద్ద ఎత్తున వివిధ పార్టీల నుండి నాయకులు కార్యక్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక స్థానాలలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని, నాయకులు కార్యకర్తలు సమిష్టిగా అభ్యర్థులు అత్యధిక మెజార్టీ సాధించే దిశగా కష్టపడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెట్టిపల్లి ముత్యం, మాజీ వార్డు సభ్యురాలు మట్ట లలిత, ముత్వెల్లిగూడెం నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# దళిత సీనియర్ నాయకులు రాపోలు రాములును అవమానిస్తే ఊరుకోం

**● తెలంగాణ మాదిగ జేఏసీ అధికార ప్రతినిధి ఎర్రవల్లి కృష్ణ**
**● మేడ్చల్ జిల్లా, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు దళిత నాయకుల పట్ల తీరు మార్చుకోకపోతే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామన్న ఎర్రవల్లి కృష్ణ**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎర్రవల్లి కృష్ణ

ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 21): దళిత సీనియర్ నాయకులు రాపోలు రాములు పట్ల కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా, నియోజకవర్గ నాయకులు చిన్న చూపుచూస్తూ అవమానపరిస్తే ఊరుకోబోమని, తీరు మార్చుకోకపోతే రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని తెలంగాణ మాదిగ జేఏసీ అధికార ప్రతినిధి ఎర్రవల్లి కృష్ణ అన్నారు. ఆదివారం ఘట్కేసర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత సంఘాల నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గం లోని దళిత కాంగ్రెస్ నాయకులను ఆ పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులు అవమాన పరుస్తున్నారని అన్నారు. బోడుప్పల్‌కు చెందిన మేడ్చల్ నియోజకవర్గం దళిత కాంగ్రెస్ నాయకులు రాపోలు రాములను కొందరు ఆ పార్టీ జిల్లా, నియోజకవర్గ నాయకులు ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కావాలనే ముందు వరస సీట్లో కూర్చోబెట్టకుండా అవమాన పరుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 1994లో బీఎస్పీ తరపున పోటీ చేసి ప్రత్యర్థి మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ కు రాపోలు రాములు గట్టి పోటీ ఇచ్చారని, బోడుప్పల్ నుండి ఎంపీటీసీ, వార్డు మెంబర్ గా ప్రజా క్షేత్రంలో గెలిచిన నాయకుడి పట్ల తమ తీరును మార్చుకోవాలని సదరు కాంగ్రెస్ నాయకులకు ఆయన సూచించారు. దళిత నాయకుల పట్ల ఇలానే వ్యవహరిస్తే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఎండి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐతే సాయన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గంగారం అంజయ్య మాదిగ, బొడ్డు నర్సింగరావు, మారుపాక సతీష్ మాదిగ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న పలువురు నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి నగరంలోని 12, 13, 22 డివిజన్లకు చెందిన కార్పొరేటర్లు అమర్ సింగ్ తూంకుంట్ల లక్ష్మి ప్రసన్న, భీంరెడ్డి నవీన్ రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అధ్యక్షతన బీఆర్ఎస్‌కి చెందిన పలువురు ఆదివారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్, పట్నం రినీష్ రెడ్డిల సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, సమగ్రాభివృద్ధికి పాటుపడే కాంగ్రెస్ పార్టీని బలపరచడం ఎంతో అవసరమన్నారు. మల్కాజిగిరి లోక సభ నియోజకవర్గం పార్టీ అభ్యర్థిగా పట్నం సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మేడ్చల్ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్, పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, జిల్లా నాయకుడు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పార్టీ మహిళ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, నాయకులు టి.శ్రీధర్ రెడ్డి, శారద గౌడ్, మోటె ఐలయ్యలతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వివాహ శుభకార్యాలలో పాల్గొన్న కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ



దోమ, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః

దోమ మండలపరిధిలో ని మోత్కూర్ గ్రామంలో సతీష్– శ్రీవాణి వివాహానికి, యాదయ్య– అఖిల వివాహ శుభ కార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కేఎస్ఆర్ ట్రస్టు వ్యవస్థాపకురాలు రాజేశ్వరమ్మ. ఆమెతో పాటు లింగయ్య, శివాజీ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు పఠానాభ్యాసాన్ని పెంపొందించుకోవాలి

**ఏయూలో దిఎస్ కోడ్ పుస్తకాన్ని ఆవిష్కరించిన రాఘవేంద్ర**



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 21): విద్యార్థులు పఠానాభ్యాసాన్ని పెంపొందించుకోవాలని ఆకెళ్ళ రాఘవేంద్ర సూచించారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో యూనివర్సిటీ ఆంగ్లభాష విభాగం ఎల్ టై చాప్టర్ ఆధ్వర్యంలో ప్రణీత్ రెమిడి రచించిన దిఎస్ కోడ్ పుస్తకాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై యూనివర్సిటీ సీఈవో ఎస్. నీలిమా తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాస్, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాసరావు, ఎల్ టై అనురాగ్ చాప్టర్ ముఖ్య కార్యదర్శి ఎం. శ్రీధర్, వివిఎస్ వి లక్ష్మి రమణ, పీవీ లక్ష్మి ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ చేసేందుకే

## మానాన్న రాజకీయాల్లోకి వచ్చారు

- మచ్చలేని మనిషి మా న్నాన్నను మరోసారి ఆశీర్వదించండి
- బిజెపి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి
- తాండూరులో బీజేపీ భారీ బైక్ ర్యాలీ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఏప్రిల్21)ఃప్రజా సేవ చేసేందుకే మా నాన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని బిజెపి చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి తనయుడు విశ్వజిత్ రెడ్డి అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూరులో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో 1000 బైక్ లతో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ బైక్ ర్యాలీ తాండూరు పట్టణంలోని విలేమున్ కూడలి నుండి ప్రారంభమై వినాయక్ చౌక్, రైల్వే స్టేషన్, భద్రప్ప గుడి, బసవన్నకట్ట, శివాజీ చౌక్, గాంధీచౌక్ తదితర ప్రధాన వీధులలో కొనసాగింది.బైక్ ర్యాలీతో బయలు దేరిన కార్యకర్తల తో తాండూరు పట్టణం బిజెపి జెండాలతో కాషాయమయంగా మారిం ది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... మా నాన్న కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చేవెళ్ల ఎంపిగా ఉన్న సమయంలో చేవళ్ల పార్లమెంట్ ప్రాంతాన్ని చాలా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ప్రస్తుతం చేవెళ్ల పార్లమెంటుతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ,బీఆర్ఎస్ పార్టీల పాలనలో ఎన్నో అరాచకాలు జరిగాయన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల చూపు బీజేపీ వైపు ఉందని తెలిపారు.పార్లమెంటు ఎన్నికల్లో ఎలాంటి మచ్చలేని నాయకుడు మా నాన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డికి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్,సీనియర్ నాయకులు,యాలాల ఎంపిపి బాలేశ్వర్ గుప్తా, రాష్ట్ర మహిళా మోర్చా సెక్రెటరీ సాహు శ్రీలత,జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్,పట్టణ అధ్యక్షుడు నాగరం మల్లేష్,జిల్లా అధికార ప్రతినిధి జుంటుపల్లి వెంకట్, బీజేవైఎం నాయకులు అంతారం కిరణ్ కార్యకర్తలు,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**తాండూరు పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ.**

## సిఐటీయూ మండల నూతన కమిటీ ఎన్నిక



సిఐటీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంటున్న జిల్లా నాయకులు

తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : మండల కేంద్రంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా సిఐటియూ అధ్యాక్షులు రాజు, ఉపాధ్యాక్షులు రవికుమార్, ఆమ్లెట్ ఏరియా కమిటి కన్వీనర్ పెంటయ్య ఆద్వర్యంలో సిఐటియూ మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం రమేష్, ఉపాధ్యక్షులు యాదయ్య, సహాయ కార్యదర్శి టీ మల్లేష్ , బి మల్లేష్ , అంజయ్య, శ్రీను, కోశాధికారి బి రవి, కమిటీ సభ్యులు శేఖర్, మల్లేష్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎన్నో రాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ఏ రవికుమార్, ఆమ్లెట్ ఏరియా కమిటీ కన్వీనర్ జే పెంటయ్య మాట్లాడుతూ హమాలీల హక్కులు, హమాలి సంఘాల ద్వార కూలిలకు కలిగే ప్రయోజనాల గురించి, అదేవిధగా కేంద్ర రాస్ట్రాల ప్రభుత్వా అవలంభిస్తున్న విధానాల గూర్చి హమాలీలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లానాయకులు, మండల నాయకులు, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధాని కావాలని చర్చిలో ప్రార్ధనలు



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): గుర్రంగూడ లో నిట్టూరి ఏసురత్నం చర్చిలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి అని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డి ఎంపీగా గెలవాలని చల్లా నరసింహారెడ్డి పలువురు ఫాదర్స్ చర్చిలో ప్రార్ధనలు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ లో ఆదివారం నిట్టూరి ఏసురత్నం చర్చిలో చల్లా నరసింహారెడ్డి తోపాటు పలువురు ఫాదర్స్ కలిసి దేశానికి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ కావాలని, అదేవిధంగా పార్లమెంట్ ఎంపీగా రంజిత్ రెడ్డిని కావాలని భక్తిశ్రద్ధలతో ప్రార్ధన చేశారు. అనంతరం చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ 10 సంవత్సరాలుగా చేసింది. దేశానికి ఎలాంటి ఏమీ చేయలేదని నరేంద్ర మోడీ ప్రతి కుటుంబానికి 15 లక్షలు వేస్తానని అన్నారు, ఏం వేయలేదు, సంవత్సరానికి 2000 ఉద్యోగాలు ఇస్తానని అన్నారని పేర్కొన్నారు. అయినా ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. తెలంగాణ వచ్చినట్లయితే పది సంవత్సరాల భారత రాష్ట్ర సమితి పార్టీ కూడా ఏమి చేసింది లేదని ప్రజలు గుర్తించాలని కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ అని దళిత బంధువు అని చెప్పి ప్రజలను మోసం చేశారు. తప్ప ఏ దళితులకు ఏ హామీలు ఎవరికి ఏమీ చేయలేదని ఇప్పుడు చూసినట్లయితే కాంగ్రెస్ చేపట్టిన 6 గ్యారంటీలు 100 రోజుల్లో దాదాపు అన్ని పథకాలు విడుదల చేశామని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల విద్యుత్తు ఇందిరమ్మ ఇల్లులు ఆరోగ్యశ్రీ మహిళలకు మహాలక్ష్మి రైతు భరోసాలు వికాస హామీలు విడుదల చేశామని అన్నారు. ప్రజలు మొన్న జరిగిన తుక్కుగూడ జన జాతర సభలో ఐదు న్యాయ పథకాలు ప్రజలు గుర్తించాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి అన్నారు. నిట్టూరు ఏసురత్నం చర్చిలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రార్థన చేశారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు కాంగ్రెస్ గెలవాలని, అదేవిధంగా చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ఎంపీగా గెలవాలని చల్లా నరసింహారెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు లక్ష్మి, చర్చి పాస్టర్ క్రిస్టియన్ సోదరులు, సోదరులు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని మార్చే శక్తుల్లారా ఖబడ్దార్

- కీసర మండలంలో ఘనంగా జరిగిన 116వ జ్ఞాన మాల కార్యక్రమం
- ముఖ్యతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకురాలు గుజ్జుక నర్మద పరుశురాం



కీసర,మేజర్ న్యూస్: ప్రపంచం గర్వించేలా భారత దేశానికి రాజ్యాం గంను అందించిన డా. బా బా సా హె బ్ అంబేద్కర్ అవమానిం చేలా ఎవరైనా రాజ్యం గంను మారుస్తా మంటే కబర్దార్ అని దమ్మాయి గూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు గుజ్జుక పరుశురాం హెచ్చరించారు. ఆదివారం కీసర మండల అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో జరిగిన 116వ వారం జ్ఞానమాల కార్యక్రమం వైభవంగా జరిగింది. ముఖ్య అతిదిగా హాజరైన నర్మదా పరుశురాం దంపతులు బాబాసాహెబ్ విగ్రహంకు పూలమాల వేసి నివాళులు అర్పించి జై భీం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కీసర మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కొమ్ము సుదర్శన్, ప్రధాన కార్యదర్శి తుడుం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తునరన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ రచనలో బడుగు బహీనవర్గాలతో పాటు మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేడు మహిళలు రాజకీయంగా, ఆర్దికంగా ,సామాజికంగా చైతన్యవంతం అవుతున్నారని. లక్ష పేజీల రాజ్యాంగ రచనలో పురుషులకు మహిళలకు సమాన హక్కులను కల్పించడం పై హర్షం వ్యక్తపరచున్నట్టు తెలిపారు. ప్రపంచం దేశాలలో నేటికీ కొన్ని దేశాలలో మహిళలకు ఓటు హక్కు లేక ఉద్యమాలు చేస్తున్నారని, మన దేశంలో కేవలం అంబేద్కర్ పెట్టిన బిక్షతో బడగు బలహీన వర్గాల వారి దిశా దశ మారే విధంగా రాజ్యాంగాన్ని మల్చారని బాబాసాహెబ్ అంబేద్కర్ ను వారు కొనియాడారు. నేడు కొన్ని మతతత్వ పార్టీలు భారత రాజ్యాంగాన్ని మార్చాలనే ఉద్దేశంతో ఉన్నాయని, ఒక వేళా అదే జరుగుతే రాజ్యాంగ రక్షణలో ఎటువంటి పోరాటాల కైనా మహిళలందరూ సిద్ధంగా ఉండాలని... మన హక్కులు, మన విధులను కాపాడు కోవడానికి ఉద్యమాలు చేయాలని మహిళలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ కీసర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు రామిడి స్వప్న రెడ్డి, బొట్టు రమేష్, గ్రామ శాఖ అధ్యక్షులు జూపల్లి రవీందర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చినంగిని బాలరాజు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కందాడి శివరాం రెడ్డి, అంబేద్కర్ సంఘ ముఖ్య సలహాదారులు మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు, పండుగ రాజలింగం, మేడ్చల్ నియోజకవర్గ జర్నలిస్ట్ యూని యన్ ప్రధాన కార్యదర్శి కర్రే గణేష్, అంబేద్కర్ సంఘ ఉపాధ్యక్షులు వేణుగోపా ల్, అంబేద్కర్ సంఘం నాయకులు మెరుగు రవి, శంకర్, శ్యామ్, సుధాకర్, ఆంజనేయులు, రామారావు, రమేష్, బిఎస్పీ నాయకురాలు రూప చంద్రమౌళి, కాంగ్రెస్ మహిళా నేతలు అరుంధతి, సులోచన, రేష్మ, మాల సంఘం అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, సంఘం సభ్యులు చంద్రమౌళి, వెంకటేశ్వర రావు, బిఎస్ రావు, గ్యాస్ వెంకటేష్, ప్రవీణ్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.





# శామీర్‌పేట మండలం నుంచి భారీగా కాంగ్రెస్‌లో చేరికలు



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21): శామీర్‌పేట టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఆదివారం షామీర్పేట్ మండలంలోని బిఆర్ఎస్ వంగ నరసింహారెడ్డి వారితో పాటు దాదాపు 500 మంది టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, మేడ్చల్ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట కూర జంగయ్య యాదవ్, హరి వర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, గుడి కమిటీ చైర్మన్ అశోక్, కమిటీ చైర్మన్ ముజీబ్, కిషోర్ యాదవ్, మహేందర్ యాదవ్, సాయిబాబా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసి ఘనంగా స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ మార్పు కోసం మారుతున్నాం అభివృద్ధి బాటలో నడుస్తాం ప్రజాభివృద్ధి, గ్రామాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతో సాధ్య మని నమ్మి పార్టీలో చేరుతున్నామన్నారు. సుధీర్ రెడ్డి మాట్లాడు తూ ప్రజలు మార్పు కావాలని ముఖ్యమంత్రి కుర్చీలు రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీని కూర్చోబెట్టారు. అదేవిధంగా పార్లమెంట్ ఎలక్షన్లో మల్కాజ్గిరి అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఉద్దేశంతోనే కాంగ్రెస్ చేస్తున్న పార్టీ చేస్తున్న అభివృద్ధి తెలుసుకొని కార్యకర్తలు, నాయకులు చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు

● మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో దోహద పడుతాయాని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి, పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దర్గ దయాకర్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ యువ నాయకుడు కొల్తూరి సాయికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో బాటసారులు, ప్రయాణీకుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాల ఏర్పాటుకు యువకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం శుభపరిణామమన్నారు. సాటి మనుషులకు సాయపడేలా సామాజిక సేవా కార్యక్రమాల్లో యువకులు పాలుపంచుకోవడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యుడు ఇర్ఫాన్, నాయకులు పాశం రాజు యాదవ్, ఉమేష్, రాజు, ఇఫ్తకర్, అఫ్సర్, సాయి రెడ్డి, చాంద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# నూతన వదువరులను ఆశీర్వదించిన వికారాబాద్ జెడ్పీటిసి ప్రమోదిని రెడ్డి



నూతన వదువరులను ఆశీర్వదిస్తున్న జెడ్పీటిసి ప్రమోదిని రెడ్డి

వికారాబాద్,మేజర్ న్యూస్ (ఎప్రిల్ 21)ః వికారాబాద్ పట్టణంలోని గాంధీకాలనీ వాసి వినోద్- సుధారాణి వివాహ శుభకార్యానికి వికారాబాద్ జెడ్పీటిసి ప్రమోదిని రెడ్డి హాజరై ఇరువురుని ఆశీర్వదించారు. ఆదివారం వినోద్ స్వగృహానికి చేరుకొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఆమెతో పాటు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మీడియా ప్రతినిధి శ్రీశైల్ రెడ్డి, నాయకులు ప్రతాప్, సంతోష్, శ్రీరాములు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధారూర్ మండలంలో నూతన రైస్ మిల్ ప్రారంభం



రైస్ మిల్ ప్రారంభంలో పాల్గొన్న నాయకులు

ధారూర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21)ః మండల పరిధిలోని స్టేషన్ ధారూర్ సమీపంలో ఆదివారం నూతన రైస్ మిల్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా రైస్ మిల్ యజమాని పిఏసిఎస్ డైరెక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రైతులకు అతి చేరువలో ఉండేందుకు ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆయన మండల ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి బిజెపి పార్టీ నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షుడు రాజు నాయక్, కుల్కచర్ల జడ్పిటిసి రాందాస్ నాయక్,కుల్కచర్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, సత్తినేని సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాజప్ప, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి,ఆంజనేయులు,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంఐజి కాలనీలో బీజేపి నాయకుల ఇంటింటికి ప్రచారం



కాలనీలో ప్రచారం చేస్తున్న బీజేపినాయకులు

వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 21)ః చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి తరఫున రామయ్య గూడా ఎంఐజి కాలనీలో పట్టణ అధ్యక్షుడు నరోతం రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్స్ శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి పోకల సతీష్, జిల్లా కార్యదర్శి బుస్సా శ్రీకాంత్ ఏపీ రాజు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శిరీష, మంజుల, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# సంస్కృతి టౌన్ షిప్‌లో విజయ డైరీ ఔట్ లెట్ ప్రారంభించిన స్థానిక కౌన్సిలర్, అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు



విజయ డైరీ ఔట్ లెట్‌ను ప్రారంభిస్తున్న బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 21) : సంస్కృతి టౌన్ షిప్ వాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని స్థానిక కౌన్సిలర్, టౌన్ షిప్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్ షిప్‌లో విజయ డైరి మిల్క్ ప్రొడక్ట్ ఔట్ లెట్‌ను కంపనీ ప్రతినిధులు, అసియేషన్ సభ్యులతో కలసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టౌన్ షిప్‌లో ప్రజల అవసరాల దృష్ట విజయ డైరీ మిల్క్ ప్రొడక్ట్ ఔట్ లెట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, దశల వారిగా టౌన్ షిప్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీతవేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ షిప్ అసోసియేషన్ సభ్యులు, కంపెని ప్రతిని ధులు, ఔట్‌లెట్ నిర్వాహకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



విజయ డైరీ ఔట్ లెట్‌ను ప్రారంభించిన బెజ్జంకి హరిప్రసాద్ రావు.

# అఖిల భారత సర్వ సేవ్ సంఘ్ సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శిగా అందోజు రవీంద్రచారి నియామకం



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : అఖిల భారత సర్వ సేవ్ సంఘ్ సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శిగా సిపిఐ రాష్ట్ర నాయకుడు అందోజు రవీంద్ర చారి నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆయన్ని ఏఐటియూసీ నాయకుడు శేఖర్ రెడ్డి, ఏఐటియూసీ రంగారెడి జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ అజ్మేరా హరిసింగ్ నాయక్ సంయుక్తంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలకు అఖిల భారత సర్వ సేవ్ సంఘ్ సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శిగా రవీంద్ర చారి నియమితులు కావడం పై వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ తన పై నమ్మంతో తనకు ఈ బాధ్యతను అప్పగించిన కేంద్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ఉద్యమాలను నిర్వహించడంలో తన పై మరింత బాధ్యత పెరిగిందన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా ఉద్యమాలు నిర్వహించేందుకు తన శక్తి వంచన లేకుండా పోరాడుతానన్నారు.

# ఇండ్ల నిర్మాణనికి జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ సహకారం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) : మండల కేంద్రంతో పాటు మండల పరిదిలోని అన్ని గ్రామాలలో పూర్తి ఇండ్ల నిర్మాణం, అసంపూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా ఆదివారం రాంపూర్ గ్రామానికి చెందిన నిరుపేద సప్పిడి కృష్ణయ్య పూర్తి ఇంటి నిర్మాణం కోసం మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా సిమెంట్ అందజేయడం జరిగింది. తమ సొంతింటి కళను సాకారం చేసి ఉప్పల వెంకటేష్‌కు ఈ సందర్భంగా సప్పిడీ కృష్ణయ్య కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్, రాంపూర్ మాజీ ఉప సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీశైలంయాదవ్, తిరుమని శీను గౌడ్, చిలకం శేఖర్, సంపత్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.